ఎమ్మెల్యేకు ఆహ్వానం

కాప్రా,ఏప్రిల్ 1: కాప్రా డివిజన్ నిర్మల్‌నగర్‌లోని రామాలయంలో జరిగే శ్రీరామనవమి వేడుకలకు హాజరుకావాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మంగళవారం ఆలయ కమిటీ ప్రతినిధులు కలిసి మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు.

వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

శామీర్‌పేట, ఏప్రిల్ 1: వేసవి శిబిరాన్ని విద్యార్థులు, బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్ష శోధ సంస్థానం నిర్వాహకురాలు నీరజ అన్నారు. అలియాబాద్‌లోని ఆర్ష శోధసంస్థానంలో బాలబాలికలకు కత్తిసాము, కర్రసాము, ధనుర్‌విద్యా, అగ్నిహోత్రము, ధ్యానము, మంత్రాలు, శ్లోకాలు, థైక్వాండో వంటి విద్యలపై శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. 8 నుంచి 20 సంవత్సరాల వయస్సు పరిమితితో బాలికలకు మొత్తం 50 మందికి గాను ఈనెల20 నుంచి మే 25 వరకు, 20 మంది బాలురకు మే 26 నుంచి జూన్ 10 వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ శిబిరంలో చేరదలచిన వారు ఏప్రిల్ 10లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సంస్థానంను సంప్రదించాలని కోరారు.

డాక్టర్ ప్రసాద్ సేవలు మరువలేనివి

ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో డాక్టర్ ప్రసాద్‌ను సన్మానిస్తున్న వైద్యులు తదితరులు

ఘట్‌కేసర్, ఏప్రిల్ 1: ప్రజలకు విశిష్ట సేవలు అందించి ఉత్తమ వైద్యుడిగా పేరు ప్రఖ్యాతులుగాంచిన డాక్టర్ ప్రసాద్ సేవలు మరువలేనివని మేడ్చల్-మల్కాజిగిరి ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ అనురాధ అన్నారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ పరిధి ఎన్ఎఫ్‌సీనగర్‌లోని ఎస్ఎల్ఎన్ కన్వెన్షన్‌లో ఘట్‌కేసర్ ప్రభుత్వ దవాఖాన సివిల్ సర్జన్, గైనకాలజిస్ట్ డాక్టర్ పి.ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా మంగళవారం సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, ఆయా శాఖల అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ దవాఖాన ఆర్ఎం ఓ సంగీత్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, ఘట్ కేసర్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మురళి పావని జంగయ్య యాదవ్, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, నాయకులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో ఆస్తిపన్ను వసూళ్లు

కాప్రా, ఏప్రిల్ 1: సర్కిల్‌లో 2024- 2025 సంవత్సరానికి రికార్డు స్థాయిలో ఆస్తి పన్ను వసూలు జరిగాయి. ఈ ఏడాది నిర్ణయించిన టార్గెట్ రూ.61.19 కోట్లను అధిగమించి రూపాయలు రూ. 40.90 లక్షల మేర అధికంగా ఆస్తి పన్ను వసూలు జరగడం విశేషం. ఆఖరి రోజు మార్చి 31 అర్ధరాత్రి వరకు ఆస్తి పన్ను కౌంటర్లు కొనసాగగా, ఆఖరి రోజే రూ .2.42 కోట్ల ఆస్తిపన్ను వసూలైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది సంబంధించి ఆఖరి రోజు వరకు రూ. 61.5 9 కోట్ల ఆస్తి పన్ను వసూలు కావడం విశేషం. ఆస్తి పన్ను వసూలు వివరాలు ఇలా ఉన్నాయి.

బీఆర్ఎస్ వైపే ప్రజలు ఉన్నారు:ఎమ్మెల్యే

మల్కాజిగిరి, ఏప్రిల్ 1: తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నారని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో మచ్చబొల్లారం డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు నర్సింగరావు, విజయ్ కుమారులనుకండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో కల్యాణలక్ష్మి,షాదీముబారక్‌తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని అయితే బంగారం ఇవ్వడం మరిచారని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందని అన్నారు. ప్రజల కోసం పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీని చూసి కాంగ్రెస్ నాయకులు చేరడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు వెంకన్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



క్యాంప్ కార్యాలయంలో మచ్చబొల్లారం డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ రావు, విజయ్ కుమార్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తుల ఆహ్వానం

మేడ్చల్, ఏప్రిల్ 1: రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మున్సిపాలిటీ కమిషనర్ నాగిరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, ఈడబ్ల్యూపర్గాల ప్రజలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇప్పటికే మీ సేవలో దరఖాస్తు చేసుకుని ఉంటే సంబంధిత డాక్యుమెంట్లను దరఖాస్తు ఫారంతో మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు ఆధార్, రేషన్ కార్డు లేదా ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, డ్రైవింగ్ లైసెన్స్, పట్టాదార్ పాసుబుక్, సదరం సర్టిఫికెట్, పాస్ పోర్ట్ సైజు ఫొటో సమర్పించాలని ఆయన సూచించారు.

యువకుడు అదృశ్యం

హరీష్(ఫైల్)

జవహర్‌నగర్,ఏప్రిల్1: ఇంటర్వ్యూ కోసమని ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు అదృశ్యమయ్యాడు. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి దమ్మాయిగూడలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... దమ్మాయిగూడ ప్రాంతంలోని భవనీనగర్‌లో శివరాత్రి జ్యోతి, భర్త వెంకటేశ్వర్లు, ఇద్దరు కుమారులతో కలిసి నివసిస్తున్నారు. వ్యవసాయ పనుల నిమిత్తం తల్లిదండ్రులు స్వగ్రామం జనగామ జిల్లా కిలాషాపూర్ గ్రామంలో ఉంటున్నారు. శివరాత్రి హరీశ్ (26) తన అన్న వద్ద ఉంటూ ఉద్యోగ అన్వేషణలో ఉన్నాడు. మార్చి 31 ఇంటర్వ్యూ ఉందని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్ళి తిరిగి వచ్చాడు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం మిత్రుడు రాకేష్ వాహనంపై బయటకు వెళ్ళిన హరీశ్ ఇంత వరకు తిరిగిరాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'పూర్వీకుల భూమిని కబ్జా నుంచి కాపాడాలి'

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కొన్నే అంజయ్యగౌడ్, శంకర్‌గౌడ్, హరిదాస్‌గౌడ్

కీసర, ఏప్రిల్ 1: తమ పూర్వీకులకు చెందిన భూమిని కబ్జా నుంచి కాపాడాలని పలుమార్లు ఫిర్యాదు చేసినా నాగారం మున్సిపల్ కమిషనర్ పట్టించుకోవడం లేదని బాధితులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కీసరలో మంగళవారం రాంపల్లి గ్రామానికి చెందిన కొన్నే అంజయ్యగౌడ్, కొన్నే శంకర్‌గౌడ్, కొన్నే హరిదాస్‌గౌడ్‌లు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అనుకూలంగా కోర్టు తీర్పు ఇచ్చిన స్థానిక మున్సిపల్ కమిషనర్ కబ్జాదారులకే వత్తాసు పలుకుతూ అనుమతులు లేకుండా చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. రాంపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 381, 382,383,384,387లో తమ పూర్వీకులైన జమ్మల కిష్టమ్మ-నర్సయ్యలకు 31.13 ఎకరాల భూమి ఉందని, వారి తదనంతరం వారి వారసులైన కొన్నే లక్ష్మీ, మల్లమ్మలకు చెందుతుందని, అయితే తమ పూర్వీకుల ప్రమే యం లేకుండానే కొంతమంది దయాదులు కొందరు తప్పుడు పత్రాలతో ఆ భూమిని విక్రయించి అమ్ముతుండగా విషయం తెలుసుకున్న తాము 20003లో వెంటనే కోర్టును ఆశ్రయించగా ఆ భూమి తమకే చెందుతుందని 2006లో కోర్టు తమకు అనుకూలంగా తీర్పు నిచ్చిందని చెప్పారు. కోర్టు తీర్పు ఆధారంగా అప్పటి తహసీల్దార్ జమ్మల కిష్టమ్మ వారసులకు మోటేషన్ చేసిందని, కొందరు అక్రమార్కులు ఆ భూమిలో లక్ష్మీనగర్ ఆసోసియేషన్ పేరిట ప్లాట్లు విక్రయించారు. దీంతో పలుమార్లు కోర్టును ఆశ్రయించిన తీర్పు తమకే అనుకులంగా రావడం జరిగిందన్నారు. గత సంవత్సరం 2024లో హైకోర్టును ఆశ్రయించగా తమ కే అనుకూలంగా తీర్పు వచ్చిందనిఆ స్థలంలో రిజిస్ట్రేషన్‌లను నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసిందని, ఆ స్థలంలో వివాదం ఉందని సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి కొంతమంది అక్రమార్కులు మున్సిపల్ అధికారుల అండదండలతో ఆ స్థలంలో రూంలను వేసి కంపౌండ్ వాల్ నిర్మించి కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు. చట్టా రీత్యా అక్రమాలకు పాల్పడుతున్న మున్సిపల్ అధికారుల మీద తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

జవహర్‌నగర్, ఏప్రిల్1: గుర్తు తెలియని వ్యక్తి బాలాజీనగర్ వెంకటేశ్వరకాలనీ కమా న్ సమీపంలో పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు తెలియజేయడంతో గాంధీ దవాఖానకు తరలించిన విష యం తెలిసిందే. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సబ్ ఇన్స్పెక్టర్ రాము కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని వెంకటేశ్వరకాలనీ కమాన్ పక్కకు గుర్తు తెలియని వ్యక్తి పిట్స్ వచ్చి పడి ఉండటాన్ని స్థానికులు గమనించి జవహర్‌నగర్ పోలీసులకు తెలియజేశారు. గాంధీ దవాఖానలో చికిత్స పొందుతుండగా సోమవారం మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఎవరైనా గుర్తుపట్టినచో జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తాం

సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, ఏప్రిల్ 1: పేదల ఆరోగ్యానికి భరోసా ఇస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ పత్రాలను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ జేఏసీ అధ్యక్షుడు వెంకన్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక బాధ్యతలు అలవర్చుకోవాలి

ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

శామీర్‌పేట,ఏప్రిల్ 1: విద్యార్థులు విద్యతో పాటు సామాజిక బాధ్యతలు అలవర్చుకోవాలని ఉస్మానియా యూనివర్సిటీ కో ఆర్డినేటర్ ఈ.విద్యాసాగర్ అన్నారు. మూడుచింతలపల్లి మండల కేశవరం గ్రామ పరిధిలోని శ్రీబాలాజీ వెంకటేశ్వర స్వామి జూనియర్ కళాశాలలో ప్రభుత్వ సిటీ కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమం మంగళవారం ముగిసింది. మాదక ద్రవ్యాల వినియోగం, న్యాయం అన్యాయంపై నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక చంద్రయ్య, గోపాలకృష్ణ, ఎన్ఎస్ఎస్ శిబిరాల పిఓ డాక్టర్ వి.శ్రీదేవీ, డాక్టర్ బి. సుధక్షణ, డాక్టర్ ఎల్.తిరుపతి, డాక్టర్ బి. కృష్ణ చంద్రకీర్తి , డాక్టర్ రావింద్ర బాబు, కో ఆర్డీనేటర్ డాక్టర్ డి.నాగరాజు, పాల్గొన్నారు.

గురుకుల్ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

ఘట్‌కేసర్,ఏప్రిల్1: గురుకుల్ విద్యాలయ పరిరక్షణనే కర్తవ్యంగా ప్రతి ఒక్కరు ముందుకు రావాలని గురుకుల్ విద్యాలయ పూర్వ విద్యార్థి మానుక కుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం కల్పించాలని మాజీ సర్పంచ్ అబ్బ సాని యాదగిరి యాదవ్ చేపట్టిన సేవ్ గురుకుల్ ఉద్యమంలో భాగంగా మంగళవారం ఉత్తరాలను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలకు పంపిణీ చేశారు. 50 రోజులకు పైగా ఉత్తరాల ఉద్యమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నపాటికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఇకనైనా స్థానిక కాంగ్రెస్ నాయకులు స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సారా శ్రీనివాస్ గౌడ్, కేఫా, శివరాత్రి సురేశ్, లంబ శేఖర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్ పోస్టాఫీసు వద్ద ఉత్తరాలను పోస్టు చేస్తున్న పూర్వ విద్యార్థులు.

జీడిమెట్ల హమాలి అడ్డా వద్ద చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్

దుండిగల్, ఏప్రిల్ 1 : చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమని జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంత హమాలీ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జీడిమెట్ల హమాలీ అడ్డా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ.. జీడిమెట్ల నర్సాపూర్ ప్రధాన రహదారిపై పాదచారుల దాహాన్ని తీరుస్తూ సామాజిక సేవలో భాగస్వామ్యం అవుతున్న హమాలీ కార్మికులకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు స్వామి, సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి దేవదానం, ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు శ్రీనివాస్, అంజయ్య, హమాలీ సంఘం నాయకులు శీను, నరసింహారెడ్డి కరుణాకర్, మహేశ్, మల్లారెడ్డి, శేఖర్, వీరేశ్, తదితరులు పాల్గొన్నారు

బాటసారుల దాహార్తి తీర్చడం అభినందనీయం..

చలివేంద్రం వద్ద కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు

మియాపూర్ ఏప్రిల్ 1: వివేకానంద నగర్ డివిజన్ సుమిత్ర నగర్ జాతీయ రహదారిపై చైతన్యనగర్ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రోజా దేవి మాట్లాడుతూ.. వేసవికాలంలో బాటసారిగా దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు ..కొన్ని సంవత్సరాలుగా ఈ సంస్థ తమ సేవలను అందిస్తూ ప్రజలకు తాగునీటిని అందిస్తుండడం అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత గొట్టి మొక్కల పెద్ద భాస్కరరావు, కమిటీ సభ్యులు బాలరాజు నరసింహచారి, కేఎన్ రెడ్డి, కృష్ణంరాజు యాదగిరి, అనిల్‌కుమార్, మల్లేశ్, నవీన్ చారి, బాలకృష్ణ, లక్ష్మణ్, సాయికుమార్ , తదితరులు పాల్గొన్నారు.

మక్త చెరువు ఎఫ్‌టీఎల్‌లో అక్రమ నిర్మాణం..!

మియాపూర్, ఏప్రిల్ 1: విలువైన చెరువు స్థలాల సంరక్షణలో సం బంధిత శాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు . ఫలితంగా కోట్ల విలువచేసే చెరువు స్థలం కబ్జాకు గురవుతోంది. ఈ తతంగం బహిరంగంగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావు ఇస్తున్నది. మరోపక్క వరుస సెలవులను ఆసరాగా చేసుకుని చెరువు స్థలంలో వందలాది గజాల్లో చక చక అక్రమ నిర్మాణాన్ని పూర్తి చేస్తున్నారు. మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తమహబూబ్‌పేట్ పెద్ద కుంట చెరువులో ఎఫ్టీఎల్ సుమారు 300కు పైగా గజాల్లో ఓ వ్యక్తి ఆక్రమించి భారీ షెడ్ నిర్మాణం చేపట్టాడు. ఆ స్థలాన్ని దశలవారీగా చదును చేసి వరుస సెలవులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం పూర్తి చేశాడు. స్థానిక నేతల అండదండలతో ఈ కబ్జా వ్యవహారానికి తెరలేపినట్టు సమాచారం. ఈ నిర్మాణంపై స్థానికులు హైడ్రాకు సైతం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పం దించి ఈ అక్రమనిర్మాణంపై దృష్టి సారించి.. కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

హనుమాన్ చాలీసా పారాయణం..

జీడిమెట్ల, ఏప్రిల్ 1 : రాబోయే శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కుత్బుల్లాపూర్ సర్కిల్, సుభాష్‌నగర్ డివిజన్, సుభాశ్‌నగర్‌లో యనమదల వెంకట్రావు, వెంకటలక్ష్మీ దంపతుల ఆధ్వర్యంలో మంగళవారం 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు.. భక్తి శ్రద్ధలతో నృత్యాలు, కోలాటాలు చేసి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు ఇచ్చి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి కాలనీ గురుదత్త క్షేత్రం ఈశ్వరరావు, గిరిబాబు, ఎంఎస్ వాసు, సత్యనారాయణ, సత్తిబాబు, భక్తులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

వేతనాల కోసం పంచాయతీ కార్మికుల నిరసన

శామీర్‌పేట, ఏప్రిల్ 1: మా జీతాలు మాకు చెల్లించాలని పంచాయతీ కార్మికులు ఆందోళనకు దిగారు. మండల పరిధి లాల్‌గడి మలక్‌పేట గ్రామ పంచాయతీ వద్ద పంచాయతీ కార్మికులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కైర సుధాకర్, ఆరోగ్యం, కార్మికులు మాట్లాడుతూ పంచాయతీ కార్మికుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చలగాటం ఆడుకుతుందన్నారు. 4 నెలలుగా పంచాయతీ కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తెలుసుకున్న గ్రామ ప్రత్యేక అధికారి, ఎంపీడీవో మమతాభాయి ఫోన్‌లో కార్మికులతో మాట్లాడి సెలవు దినం కోవడంతో అధికారులు అందుబాటులో లేరని బుధవారం కార్మికుల సమస్యకు పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. దీంతో మధ్యాహ్నం విధుల్లోకి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఆరోగ్యం, సుధాకర్, రాజు, మహేశ్, హరికృష్ణ, శంకర్, సాయమ్మ, కమలమ్మ, లావణ్య, రాములమ్మ, దేవమ్మ, ప్రమీళ, జయమ్మ, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

లాల్‌గడి మలక్‌పేట పంచాయతీ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులు

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 1: అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు నేతలు కోరారు. రంగారెడ్డినగర్ డివిజన్, గాంధీ నగర్ ఆస్బెస్టాస్ కమాన్ వద్ద మంగళవారం భవన నిర్మాణ కార్మికుల సమావేశం జరిగిం ది. కార్మికుల అడ్డాల్లో కనీస వసతులు, 65 ఏళ్ల వారికి రూ.పదివేల పెన్షన్ అందించాలన్నారు. సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రిని కలిసి వివరిస్తామన్నారు. సమావేశంలో ఐలయ్య, రషీద్, మదన్, సాయి, యూసుఫ్, బాలాజీ, తదితరులు పాల్గొన్నారు

అలరించిన సత్య హరిశ్చంద్ర నాటకం

ఫిలింనగర్‌లోని రామానాయుడు కళామండపంలో పొత్తూరు వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్య నాటకోత్సవాల్లో భాగంగా మంగళవారం సాయంత్రం హైదరాబాద్ సురభి కళా నాట్యమండలి ఆధ్వర్యంలో సత్య హరిశ్చంద్ర నాటక ప్రదర్శన ఆహుతులను ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీబీ మాజీ డీజీ పూర్ణచందర్‌రావు హాజరయ్యారు. హరిశ్చంద్రుడిగా దేవనాథ్ సూరి, సురభి నిభిలేష్, చంద్రమతిగా లక్ష్మీశ్రీ, నక్షత్రకుడిగా దుర్గాప్రసాద్ ప్రధాన పాత్రల్లో ఆకట్టుకున్నారు. అనంతరం ఫీనిక్స్ ఫౌండేషన్ చైర్మన్ చుక్కపల్లి సురేష్ కళాకారులను అభినందించారు. - బంజారాహిల్స్

మైనర్లతో భిక్షాటన చేయిస్తున్న వ్యక్తిపై కేసు

పీర్జాదిగూడ ఏప్రిల్ 1:మైనర్లను భిక్షాటన చేయించి సొమ్ము చేసుకుంటున్న వ్యక్తిపై కేసు నమోదైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ గుంటూరు జిల్లా ఉప్పర్‌పల్లి గ్రామానికి చెందిన ఏడుకొండల కుమారుడు తిరుమల తిరుపతి (32) లేబర్‌గా పని చేసుకుంటూ నగరంలోని మీరుపేటలో నివాసం ఉంటున్నాడు. స్థానికంగా ఉండే గుడిసెల్లో ఉంటున్న పేద పిల్లలతో ఒక్కొక్కరికి రోజుకు రూ .150 చెల్లించి కొంతకాలంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో దేవుళ్ల ఫొటోలు పెట్టుకొని భిక్షాటన చేయించి సొమ్ము చేసుకుంటున్నాను. మంగళవారం పీర్జాగూడ కార్పొరేషన్ పరిధి పీఎన్ టీ కాలనీలో భిక్షాటన చేస్తున్నారని విశ్వసనీయ సమాచారం అందుకున్న మేడిపల్లి పోలీసులు ఆ ప్రాంతంలో దాడి చేసి నిర్వాహకుడితో పాటు తొమ్మిది మంది మైనర్లను అదుపులోకి తీసుకున్నారు. మైనర్లను చిల్డ్రన్స్ వెల్ఫేర్ కమిటీకి అప్పగించారు. నిర్వాహకుడు తిరుపతిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

ఘట్ కేసర్, ఏప్రిల్ 1: రైలుకిందపడి ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధి అంకుషాపూర్ సమీపంలో మంగళవారం జరిగింది. సికింద్రాబాద్ రైల్వే పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం. ఘట్ కేసర్ మున్సిపాలిటీ, అంకుషాపూర్ కు చెందిన కొండల అశోక్ యాదవ్(42) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం ఘట్‌కేసర్- బీబీనగర్ రైల్వే స్టేషన్ల మధ్య అంకుషాపూర్ సమీపంపలో గుర్తుతెలియని రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం తెలుసుకున్న రైల్వే పోలీసులు పంచనామా చేసి మృతదేమాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరంలోని గాంధీ దవాఖానకు తరలించారు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నట్లు, మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని చెప్పారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని బంధువులకు అప్పగించి కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం

రామంతాపూర్,ఏప్రిల్ 1: రామంతాపూర్ అయ్యప్ప స్వామి ఆలయ అభివృద్ధికి అయ్యప్ప స్వామి పరమ భక్తుడు రాచకట్ల యాదగిరి శ్యామల దంపతులు లక్ష రూపాయల ను మంగళ వారం ఆలయ ప్రతినిధులకు విరాళంగా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు మురళీధర్ నాయర్, రేవు నరసింహ కురుమ, నామ్ రాజి రెడ్డి, నగేశ్ గుప్తా, అరుణ్ సాయి, రామేశ్వర్ గౌడ్ ,రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

సికింద్రాబాద్: తెలంగాణ ఉద్యమకారులకు అండగా నిలుస్తామని ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 21న జరగబోయే ప్లీనరీ సమావేశానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం ఆయన ఆవిష్కరించారు.

పత్రికా ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది నా యొక్క క్లయింట్ శ్రీ జిట్టా మదుసూదన్ రెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి R/o ప్లాట్ నం.1, రావి స్వప్న రెసిడెన్సీ, సఫారీ నగర్, కొత్తగూడ, కొండాపూర్ హైదరాబాద్ గారికి చెందిన ప్లాట్